జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

మంగళవారం 8 ఏప్రిల్ 2025 www.prajajyothinews.com పేజీలు :10


## ప్రజావాణి కి 50 దరఖాస్తులు

- ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్





## రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలులో ..

# జాప్యం లేకుండా చూడాలి

నల్గొండ ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వ ప్రధామ్య పథకాల అమలులో జాప్యం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ తర్వాత జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమైన కార్యక్రమాల నిర్వహణలో మండల ప్రత్యేక అధికారులను భాగస్వామ్యం చేయాలన్నారు. తాగునీటికి ఎక్కడ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకించి



## అతిరథ మహారధుల సమక్షంలో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన శంకర్ నాయక్



మిర్యాలగూడ, ఏప్రిల్ 07,( ప్రజాజ్యోతి ): మంత్రులు, ఎంపీలు,ఎమ్మెల్యేలు,పార్టీ అతిరథ మహారధులు వెంటరాగా ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ సోమవారం శాసనమండలిలో ప్రమాణ స్వీకారం చేశారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ల సమక్షంలో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పెద్దలు కుందూరు జానారెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ), బాలు నాయక్ లు హాజరు కాగా ఎమ్మెల్సీ లుగా విజయశాంతి,అద్దంకి దయాకర్, సత్యం లతో పాటుగా శంకర్ నాయక్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ

## కాంగ్రెస్ హయం లో సంక్షేమ ఫలాలు



- నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

## ఉమ్మడి నల్లగొండ జిల్లాను

# అభివృద్ధి చేసుకుందాం

మునుగోడు, దేవరకొండ లను మరింత అభివృద్ధి చేద్దాం

నూతన ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం శంకర్ నాయకులకు సన్మానాలు

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

హాజరైన మాజీ సిపిఐ ఎమ్మెల్యేలు పల్లా వెంకటరెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు నేతలు



సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 07, (ప్రజాజ్యోతి) : ఈసారి ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు మునుగోడు దేవరకొండ నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసుకుందామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం శాసనమండలి



## నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయం

- ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

నిడమానూరు ,ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అంటేనే అభి వృద్ధి.. నాగార్జునసాగర్ నియోజక వర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నాం ు. సోమవారం త్రిపురారం మండ లంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో మాటూరులో రూ. 20 లక్షల నిర్మించిన ఆరోగ్య

## ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎంపిటిసి చామల వెంకటేష్



**భువనగిరి,రూరల్ ఏప్రిల్ 7(ప్రజాజ్యోతి)** భువనగిరి మండలం లోని అనంతారం,గ్రామంలో ఇటీవల కారణాలతో మరణించిన ఇటుకల ఎల్లమ్మ కూతురులైన,అండాలు సంతోష కవిత కు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు సామల వెంకటేష్ వారి కుటుంబాన్ని పరామర్శించి,వారికి 5,000, రూ,ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు,మాట్లాడుతూ చనిపోయిన కుటుంబానికి అండగా ఉంటానని తన వంతు పూర్తి సహాయ సహకారాలు,అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మచ్చ కృష్ణ మధిర వినోద్ గుమ్ముల గణేష్ మధిర,యాదగిరి,జట్ట నరసింహ చిందం పాపులు,గుమ్ముల సత్తయ్య మరియు,ఇతర గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 8 నుండి 22 వరకు అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమాలు

**- సి డి పి ఓ మమత**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 07,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ(యు) ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో పోషణ పక్షం -2025 కార్యక్రమాలను ఏప్రిల్ - 8 నుండి ఏప్రిల్ - 22 వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాలలో విధిగా నిర్వహించవలెనని సీడీపీఓ మమత సూపర్వైజర్లను, అంగన్వా డీ టీచర్లను ఆదేశించారు.పోషణ పక్షం -2025 లో నిర్వహించవల సిన వివిధ రకా కార్యక్రమా లను 4 ప్రతిపాదిత థీమ్ లుగా , నిర్వహించాల న్నారు.1. మొదటి 1000 రోజులపై దృష్టి సారిం చడం 2.లబ్దిదారుల మాడ్యుల్ ను ప్రజాదం ణ పొందించు ట కొరకు కార్యక్ర మం.3.సి ఎం ఏ ఎం/ఎస్ ఎస్ ఎఫ్ పి మాడ్యూల్అమలు ద్వారా పోషకాహార లోపం నివారించడం.4.పిల్లల్లో ఊబకా యాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి పై థీమ్ లను అనుసరిం చి వివిధ రకాల కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. భాగస్వామ్య ప్రభుత్వ శాఖలతో వివిధ కార్య క్రమాల నిర్వహణను సమన్వయం చేసుకోవాలని, పోషకాహార సూచికలను మెరుగుపరచడం కోసం , ప్రాజెక్ట్ పరిధిలో పోషకాహార కేంద్రీకృత అవగాహనను తీసుకువచ్చి జనాలలో చైతన్యం కలిగించాలన్నారు.ఎప్పటిలాగే పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## వక్ఫ్ అమెన్మెంట్ యాక్ట్ బిల్లు కు వ్యతిరేకిస్తూ ముస్లింల శాంతియుత నిరసన

**కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు బిల్లు ను ఉపసంహరించుకోవాలి**

**వాక్ఫ్ బోర్డ్ అమెన్మెంట్ చట్టాన్ని ఉపసంహరించుకోపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం**




**కోదాడ టౌన్, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించిన వక్ఫ్ బోర్డ్ అమెన్మెంట్ యాక్ట్ బిల్లును ఉపసంహరించుకోవాలని కోదాడ నియోజకవర్గ ముస్లిం మైనార్టీ కమ్యూనిటీ ఆధ్వర్యంలో దుర్గాపురం క్రాస్ రోడ్ వద్ద శాంతియుతంగా నిరసన చేపట్టారు.అనంతరం పలువురు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ముస్లింలపై కక్ష సాధింపు చర్యతో లౌకిక రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఇటువంటి మతోన్మాద చర్యలు చేపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న లౌకికవాద వ్యతిరేక చర్యలు అన్నింటిని లౌకిక వాదులు ఖండించాలన్నారు. ప్రభుత్వం బిల్లు ను ఉపసంహరించుకోకపోతే యావత్ భారతదేశం ముస్లిం సోదరులు అన్ని ప్రజాసంఘాలతో కలిసి ఉద్యమిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మహమ్మద్ సాబ్, మౌలానా,షాబుద్దీన్ మదర్, బాజన్, ఖలీద్, రషీద్, శమీ, ఇమ్రాన్,బషీర్,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# అతిరథ మహారథుల సమక్షంలో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన శంకర్ నాయక్



**మిర్యాలగూడ, ఏప్రిల్ 07,( ప్రజాజ్యోతి ):** మంత్రులు, ఎంపీలు,ఎమ్మెల్యేలు,పార్టీ అతిరథ మహారథులు వెంటరాగా ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ సోమవారం శాసనమండలిలో ప్రమాణ స్వీకారం చేశారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ల సమక్షంలో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పెద్దలు కుందూరు జానారెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ), బాలు నాయక్ లు హాజరు కాగా ఎమ్మెల్సీలుగా విజయశాంతి,అద్దంకి దయాకర్, సత్యం లతో పాటుగా శంకర్ నాయక్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ కోసమే పని చేశానని, వివిధ హోదాలలో పదవులు చేపట్టి పార్టీ ఎదుగుదలకి కృషి చేశానన్నారు. అధిష్టానం తనపై నమ్మకంతో అప్పగించిన పదవిని బాధ్యతగా నెరవేరుస్తా నన్నారు. తన ఎన్నికకు సహకరించిన పెద్దలు జానారెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఉత్తంకుమార్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రమాణ స్వీకారం సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన జిల్లా స్థాయి, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు పలువురు ప్రత్యేకంగా శంకర్ నాయక్ ను సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మెహబూబ్ అలీ, మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, దామరచర్ల మండల పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న యాదవ్, డాక్టర్ సదానందం, ఎల్ వి సత్యనారాయణ, ఆలంపల్లి వసంత్ కుమార్, గని తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలులో జాప్యం లేకుండా చూడాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ**



**నల్గొండ ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వ ప్రధామ్య పథకాల అమలులో జాప్యం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ తర్వాత జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమైన కార్యక్రమాల నిర్వహణలో మండల ప్రత్యేక అధికారులను భాగస్వామ్యం చేయాలన్నారు. తాగునీటికి ఎక్కడ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకించి ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వయోవృద్ధులు, దివ్యాంగులకు నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమానికి ఇదివరకే నిర్దేశించినట్లుగా సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. దేవరకొండ డివిజన్లో పౌష్టికాహార ప్రాముఖ్యత పై మరోసారి సదస్సు నిర్వహించడం జరుగుతుందని, స్థానిక శాసనసభ్యులను ఇందులో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని, ఇందుకు సంబంధించి ప్రణాళిక రూపొందించాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. ఈనెల 8 నుండి 10 రోజులపాటు పోషణ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, ఈ కార్యక్రమంలో భాగంగానే మహిళలు, గర్భిణీలు, పిల్లలు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం ఆరోగ్య జాగ్రత్తలపై గిరిజన ప్రాంతాల్లోని మహిళలకు తెలియజేసే విధంగా మరోసారి అవగాహన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. అంతేకాక టీఎస్ ఐ-పాస్ కింద వచ్చిన దరఖాస్తులను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇంచార్జి డిఆర్ఓ వై.అశోక్ రెడ్డి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు.



# ఆంధ్రా టూ హైదరాబాద్...!

**- అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ పట్టివేత**

**మిర్యాలగూడ, ఏప్రిల్ 07,( ప్రజాజ్యోతి ):** ఎలాంటి అనుమతులు లేకుండా ఆంధ్రా నుండి హైదరాబాద్ అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. సోమవారం నార్కట్ పల్లి - అద్దంకి రహదారిపై పెట్రోలింగ్ చేస్తుండగా కిష్టాపురం సమీపంలో అధిక ఇసుకలోడుతో ఉన్న లారీ పోలీసులను చూసి అతివేగంగా వెళుతుండగా , వెంటాడి నిలిపివేసినట్లు తెలిపారు. ఇసుకలోడుకు సంబంధించి అనుమతి పత్రాలు చూపించమని కోరగా తన వద్ద ఎలాంటి పత్రాలు లేవని డ్రైవర్ బత్తుల రాజు తెలిపాడన్నారు. లారీ నల్లగొండకు చెందిన రాచకొండ నరేష్ గౌడ్ దని, ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల జిల్లా చిన్నగంజం నుండి హైదరాబాద్కు ఇసుకను తరలిస్తున్నట్లు తెలిపాడని అన్నారు. ఇలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.



# ఉమ్మడి నల్లగొండ జిల్లాను అభివృద్ధి చేసుకుందాం

**మునుగోడు, దేవరకొండ లను మరింత అభివృద్ధి చేద్దాం**

**నూతన ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం శంకర్ నాయకులకు సన్మానాలు**

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**హాజరైన మాజీ సిపిఐ ఎమ్మెల్యేలు పల్లా వెంకటరెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు నేతలు**



**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 07, (ప్రజాజ్యోతి) :** ఈసారి ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు మునుగోడు దేవరకొండ నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసుకుందామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం శాసనమండలి సభ్యులుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన, నల్లగొండ జిల్లా సిపిఐ కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గానికి చెందిన నెల్లికంటి సత్యం, నల్లగొండ జిల్లా డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్, కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సిపిఐ మాజీ ఎమ్మెల్యేలు పల్లా వెంకట్ రెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు లు నూతనంగా ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేసిన వారిని సన్మానించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాను అన్ని రంగాలలో ఈసారి అభివృద్ధి పథంలో నడిపించుకుందామన్నారు. అందులో వెనుకబడిన మునుగోడు దేవరకొండ నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నేత జక్కలి ఐలయ్య యాదవ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చన గోని గాలయ్య యాదవ్, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కె శ్రీనివాస్, సంస్థాన్ నారాయణపురం మండల సిపిఐ కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సిపిఐ నాయకులు కొండూరు వెంకటేష్, పల్లె మల్లారెడ్డి మునుగోడు నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చండూరు ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి):**చండూరు మండలంలోని కస్తాల గ్రామంలో పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిఏసిఎస్ చైర్మన్ కోడి సుష్మ వెంకన్న పాల్గొని మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యము కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వ గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి మానిటరింగ్ ఆఫీసర్ జ్యోతిర్మయి వ్యవసాయ అధికారి చంద్రిక డిప్యూటీ తాసిల్దార్ నిర్మల దేవి మాజీ ఎంపిటిసి నాతాల వనజ విష్ణువర్ధన్ రెడ్డి గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షల బహిష్కరణ

**ఫీజు రియాంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలనీ డిమాండ్**

**దరిపల్లి ప్రవీణ్ కుమార్**



**భువనగిరి,ఏప్రిల్ 7(ప్రజాజ్యోతి)**ప్రైవేట్ కళాశాల అసోసియేషన్ మహాత్మా గాంధీ,యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రటరీ,దరిపల్లి ప్రవీణ్ కుమార్ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఈనెల మొదటి విడత ప్రాక్టికల్ పరీక్షలను గ్రూప్ ఎ 2 వ తేదీ నుండి,5 వ తేదీ వరకు జరగవలసిన ప్రాక్టికల్ పరీక్షలు ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజ మాన్యాలు బహిష్కరించిన విషయం తెలిసిందే,అలాగే రెండవ,విడత ప్రాక్టికల్ పరీక్షలు,గ్రూప్ బి 7 వ తేదీ నుంచి,9 వ తేదీ వరకు జరగవలసి ఉండగా ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడం వలన డిగ్రీ రెండు,నాలుగువ,ఆరవ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రైవేట్ కళాశాలల అసోసియేషన్ ఫైనాన్స్ సెక్రటరీ శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లుగా కళాశాలలకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ మరియు విద్యార్థుల ఉపకార వేతనాలు చెల్లించకపోవడంతో యాజ మాన్యాలు విద్యార్థులు ఎన్నో ఇబ్బందులకుగురవుతన్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. యాజమాన్యాలు కళాశాల నిర్వహణ లెక్చరర్ల వేతనాలు చెల్లించడానికి అప్పులు చేశాయని ఇక అప్పు పుట్టే పరిస్థితి కూడా లేదని ఈనెల 2 నుంచి అనగా గ్రూప్ ఏ ప్రాక్టికల్ పరీక్షలు బహిష్కరించినా.. ప్రభుత్వం నుండి స్పందన రాలేదని కావున ఈనెల 11 న జరగవలసిన థియరీ పరీక్షల వరకు కూడా అప్పటికి ప్రభుత్వం స్పందించకుంటే ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్న థియరీ పరీక్షలు కూడా బహిష్కరిస్తామని హెచ్చ రించారు.వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్,విడుదల చేసి పరీక్షలు సజావుగా సాగిలా చూడాలని అన్నారు.

# సామాన్యుడిలా ఎమ్మెల్యే జైవీర్..

**- ప్రజల నుంచి సానుకూల స్పందన**

**- పేద కుటుంబాలకు తగ్గనున్న ఆర్థిక భారం**

**- చింతగూడెంలో సన్న బియ్యం లబ్ధిదారు కూరాకుల పార్వతమ్మ ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి**



**హాలియా,ఏప్రిల్7(ప్రజా జ్యోతి) :** నాపై విశ్వాసం ఉంచి అత్యధిక మెజార్టీతో గెలిపించిన మీకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి హామీ ఇచ్చారు.మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో నూతన అంగన్వాడి భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు.గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడి కేంద్రాల బలోపేతంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు.జానారెడ్డి సూచనలతో రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని చెప్పారు.అనంతరం చింతగూడెం గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారు కూరాకుల పార్వతమ్మ ఇంటికి వెళ్లి సహపంక్తి భోజనం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యంతో చేసిన వంటకాలను తిన్నారు. భోజనం చేస్తూ కుటుంబ సభ్యులను యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వము అందించే సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,డిసిసి కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్, చింతల చంద్రారెడ్డి,బైరెడ్డి కోటిరెడ్డి, రాజా రమేష్ యాదవ్,నకిరేకంటి సైదులు,నిమ్మల లక్ష్మారెడ్డి,మందడి సుధాకర్ రెడ్డి,మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి,చెరుపల్లి ముత్యాలు,కూరాకుల రామయ్య, ఆవుల యాదయ్య,కందుల మదన్, రావుల శ్రీనివాస్,రామారావు, సర్దార్ నాయక్,మాజీ సర్పంచ్ కిరణ్,కుంటి గొర్ల శ్రీనివాస్,వద్ది రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మోసంగి వెంకటేశ్వర్లు,చిరంజీవి,రాంబాబు, దుండిగళ్ళ నరసింహ,మోతి తదితరులు పాల్గొన్నారు.



## ఎంపిడిఓ కు సమ్మె నోటిస్ అందజేసిన పంచాయతీ కార్మికులు సిబ్బంది

**మిర్యాలగూడ, ఏప్రిల్ 07,( ప్రజాజ్యోతి ):**తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)ఆధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడ ఎంపీడీఓ కి సమ్మె నోటీస్ అందజేశారు. ఈసందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ నాయకుడు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతు తమ న్యాయమైన డిమాండ్ ల పరిష్కారం కోసం సమ్మె కు సిద్ధమైనట్లు తెలిపారు.పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి. వేతనాలకు బడ్జెట్ కేటాయించి గ్రీన్ ఛానెల్ ధ్వారా వేతనాలు చెల్లించాల న్నారు.పంచాయితీ సిబ్బందిని కూడా 2వ పిఆర్సి పరిధిలోకి తీసుకురా వాలన్నారు.జీఓ నెం.51 వి సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని,పాత కేటగిరీలన్నింటినీ కొనసాగించాలన్నారు.కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించాలని, అర్హులైన సిబ్బందికి ప్రమోషన్ ల్లు కల్పించాలని కోరారు. పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు, ఇన్సూరెన్స్, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని,పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని,వేతనాలు పెంచాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని,ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేయాలని, వేతనాలు చెల్లించాలన్నారు. పంచాయతీల అవసరాల ప్రాతిపాదికన కార్మికుల సంఖ్యను పెంచడం తోపాటు,కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని అన్నారు.అనారోగ్యానికి గురై చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని,మరణించిన కార్మికుని దహన సంస్కా రాలకు రూ.10 వేలు కాకుండారూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులను ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ జిల్లాఅధ్యక్షుడు రవి నాయక్, గ్రామపంచా యతీ వర్కర్స్ నాయకులు బుచ్చయ్య,హనుమ, శ్రీనివాస్ రెడ్డి, రవి, మల్లయ్య,శేఖర్తదితరులు పాల్గొన్నారు.



## కనుముక్కులలో విశ్రాంతి షెడ్డు ప్రారంభోత్సవం



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి)** మండలంలోని కనుముక్కల గ్రామంలో స్మశానవాటికలలో విశ్రాంతి షెడ్ ను శ్రీ శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ కోట మల్లారెడ్డి పుష్పలత దంపతులు 1,30,000 రూ. సొంత నిధులతో నిర్మించారు. ఈ సందర్భంగా ఈ షెడ్డు ప్రారంభోత్సవానికి మాజీ జడ్పిటిసి కోట పుష్పలత మాజీ సర్పంచ్ కోటా అంజిరెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోటా రామచంద్రారెడ్డి మాజీ ఉపసర్పంచ్ పాక నరసింహ మరియు కోట సత్తిరెడ్డి, సామల నర్సిరెడ్డి, ఎలమ యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పురాతన చేద బావి కబ్జా పై కలెక్టర్ కు ఫిర్యాదు

### - కలెక్టర్కు ఫిర్యాదు చేస్తున్న వీరస్వామి గౌడ్



**ఆలేరు, ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి):**కొలనుపాకగ్రామపంచాయతీ పరిధిలోని 1వ వార్డులో ఉన్న పురాతన చేద బావి అక్రమంగా కబ్జాకు గురైందనిఆ గ్రామానికి చెందినమిట్టపల్లి వీరస్వామి గౌడ్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం అసలైన సర్వే నెంబర్‌కు బదులుగా వేరే సర్వే నంబరుతో డాక్యుమెంట్లు సిద్ధం చేసి, యాదగిరిగుట్ట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ంలో నమోదు చేసుకున్నారని, ఆపై అక్రమంగా ఇంటి నెంబర్ పొందినట్లు తెలిపారు. ఈ చర్యలు చట్ట విరుద్ధమని, పురాతన బావిని కాపాడాల్సిన బాధ్యత స్థానిక అధికారులదని వారు పేర్కొన్నారు.ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన వీరస్వామి గౌడ్, కబ్జాదారులపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే పబ్లిక్ ప్రయోజనార్థం ఆ స్థలాన్ని స్వాధీనపరిచి అక్కడ ప్రయాణికుల కోసం బహిరంగ శౌచాలయాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా ఆస్తులపై ఇటువంటి అక్రమ కబ్జాలు పెరుగుతున్న నేపథ్యంలో, అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.

## ఈ నెల 14న వాడపల్లి నృసింహ క్షేత్రం లో స్వామి వార్ల మాస కళ్యాణ మహోత్సవం



**దామరచర్ల, ఏప్రిల్ 07,( ప్రజాజ్యోతి ):** మండలంలో ప్రసిద్ధి చెందిన సంగమ క్షేత్రమైన వాడపల్లి లోని శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయంలో ఈనెల 14న స్వామి వార్ల మాస కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయకార్యనిర్వహణాధికారిణి బి. జ్యోతి, చైర్మన్ పొదిల శ్రీనివాసు లు తెలిపారు. సోమవారం స్థానికంగా మాట్లాడుతూప్రతి మాసముమాదిరిగానే ఈ ఫాల్గుణమాసం లో కూడా తేదీ14 ,సోమవారం రోజున శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రం అయిన స్వాతి నక్షత్రం ఉన్నది కావున ఉదయం 10.00 గంటలకు స్వామి, దేవేరిల కళ్యాణం దేవాలయ ప్రాంగణంలో జరగబోతుందన్నారు. ఈ పుణ్య కార్యానికి అందరూ ఆహ్వానితులే నన్నారు. స్వామి వారి కళ్యాణంలో పాల్గొనే భక్తులుముందుగా కార్యనిర్వాహణాధికారి, వాడపల్లి దేవాలయం ఫోన్:7981570939 ద్వారా పేరు నమోదు చేసుకోగలరుని తెలిపారు.కళ్యాణం లో కూర్చునే దంపతులకు స్వామి వారి శక్తి కంకణం మరియు పూజ సామగ్రి,వేద ఆశీర్వచనం తో పాటుగా శేష వస్త్రములు,మహా ప్రసాదం ఇవ్వబడునని అన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## : పశు ప్రదర్శనకు పెరుగుతున్న ఆదరణ

### - తెలుగు రాష్ట్రాల స్థాయి ఎద్దుల పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి





**తిరుమలగిరి (సాగర్), ఏప్రిల్ 07, (ప్రజాజ్యోతి):** పశు బలప్ర ఓదర్శన పోటీలు ప్రజలల్లో రోజు రోజుకు పెరుగుతుందని నాగార్జునసాగర్ నియోజకవర్గం శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీరామనవమి పండుగ సందర్భంగా నిర్వహించిన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ఎద్దుల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవమి పండగను భక్తులు ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని అన్నారు. ప్రజాభీష్టం మేరకే ఈ ఎద్దుల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ఎద్దుల పోటీలలో 8 జతల ఎద్దులు పోటీకి ప్రదర్శన ఇచ్చాయి. కార్యక్రమంలో హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ చంద్రశేఖర్ యాదవ్, మాజీ ఎంపీపీ అంగోత్ భగవాన్ నాయక్, ఆలయ కమిటీ చైర్మన్ శాగం నాగిరెడ్డి, నాయకులు శాగం పెద్దిరెడ్డి, శంకర్ రెడ్డి, వెంకటరెడ్డి, అంగోత్ పాండు నాయక్, శ్రవణ్ కుమార్ రెడ్డి, లాలు నాయక్, వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయం లో సంక్షేమ ఫలాలు

### - నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### - కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి





**కోదాడ టౌన్, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి):**నిరుపేదలకు అండగా, మహిళా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని దేగబాబు ఫంక్షన్ హాల్ లో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా కళ్యాణ లక్ష్మి చెక్కులు 470 చెక్కులకు గాను నాలుగు కోట్ల 70 లక్షల 54, 520 మంజూరైనట్లుగా తెలిపారు. కోదాడ మండలం 202, మునగాల మండలం 90, అనంతగిరి మండలం 62, చిలుకూరు మండలం 60, నడిగూడెం మండలం 56 చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ....ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని కుల, మతాలకు అతీతంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ప్రతి ఇంటికి కుటుంబ భారాన్ని మోసే ఇంటి పెద్దగా బాధ్యతలు నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు గత ప్రభుత్వాల మాదిరిగా అరచేతిలో స్వర్గాన్ని చూపే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం హామీలకు పరిమితం కాలేదని గుర్తు చేశారు.ప్రతి కుటుంబ పేదరిక సమస్యను ఆదుకోవడానికి పార్టీ ప్రాధాన్యత నిస్తుందని తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కోదాడ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి, అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, నడిగూడెం మండల అధ్యక్షులు బూత్కూరు వెంకటరెడ్డి, మునగాల మండల అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కోదాడ పట్టణ ఉపాధ్యక్షులు ఎడవెల్లి బాల్ రెడ్డి,తాసిల్దార్లు వాజిద్ అలీ, హిమ బిందు, ఆంజనేయులు, సరిత, ధ్రువ కుమార్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు సంబంధిత అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

### - డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు



**మిర్యాలగూడ, ఏప్రిల్ 07,( ప్రజాజ్యోతి ):** ప్రతి ఒక్కరూ స్వచ్ఛందం గా ముందుకొచ్చి రక్తదానం చేసి తద్వారా ప్రాణదాత లు కావాలని మిర్యాలగూ డ డి.ఎస్.పి. కె. రాజశేఖర్ రాజు కోరారు.యువత అపోహలు మానిరక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం, జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ జన్మది నం సందర్భంగా సోమవా రం మిర్యాలగూడ పట్టణం లోని రాజీవ్ చౌక్ వద్దఉన్న జనయేత్రి జాతీయ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మెగా ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. రక్తదాతలకుఅభినందనలు తెలిపారు. జిల్లాలో రక్తం కొరతను అధిగమిం చేందుకు మేము సైతం కార్యక్రమానికిపిలుపునివ్వడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఎనీమియా, తలసేమియా, సికిల్‌సెల్ వంటి సమస్యలు ఉన్నా యని, వీటితో పాటు అత్యవసర సమయాల్లో రక్తాన్ని అందించేందుకు సరిపడా నిల్వలు లేవని అన్నారు. జిల్లాలో రక్త కొరత తీరాలంటే అపోహాలు విడనాడి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 40 మంది రక్తదానం చేయడం,ఈ కార్యక్రమంలోపురుషులతో పాటు మహిళలు పాల్గొనడం అభినందనీయ మన్నారు.ఇదే స్ఫూర్తితో ఆరోగ్యవంతు లైన ప్రతిఒక్కరూ రక్తదానం చేయవచ్చని తెలిపారు. అనంతరం రక్తదాతలకు ప్రసంశా పత్రాలు అందజే శారు. ఫౌండేషన్ వ్యవస్థా పకులు మునీర్ అహ్మద్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఫౌండేషన్ కార్యాలయానికి చేరుకొని పుట్టినరోజు శుభాకాంక్షలుతెలియ జేశారు,ఎటువంటిసమస్యలున్నా తన దృష్టికి తీసుకొని వస్తే పరిష్కారానికి తనవం తు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోమిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, రూరల్ ఎస్సై లక్ష్మయ్య, నాగార్జున డిగ్రీ,పీజీ కళాశాలల అధినేత ఆనుముల మధుసూదన్ రెడ్డి, జనయేత్రి ఫౌండేషన్ ఫౌండేషన్అహ్మద్, డాక్టర్ బాలాజీ,తాజ్ బాబా, అజ్మత్ ఖాన్,యాదగిరి, దయాకర్ రెడ్డి, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు , జనయేత్రీ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## జాగ్రత్తగా ప్రయాణించు...నీ కోసం "కుటుంభం ఎదురుచూస్తుంది"

### - టిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు తడక రమేష్

### టి.ఆర్ ఫౌండేషన్ భారీకేడ్ల ఏర్పాటు




**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి)**
వాహనదారులు రోడ్డుపై జాగ్రత్తలు ప్రయాణించాలని నీ కోసం ఇంటిదగ్గర నీ కుటుంభం ఎదురుచూస్తుందని గుర్తు పెట్టుకోవాలని టిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు తడక రమేష్ కోరారు. పట్టణ కేంద్రంలోని మార్కండేయ నగర్ ప్రకాష్ నగర్ కాలనీలా రోడ్డు కు ఇరువైపులా ప్రమాదాలు జరగకుండా టిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు తడక రమేష్ ఆర్థిక సాయంతో బారికేడ్లను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన ప్రారంభించి మాట్లాడుతూ మార్కండేయ నగర్ ప్రకాష్ నగర్ కాలనీలో ప్రమాదాలు నివారించడానికి భారీకేడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని వాహనదారులు క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భోగ భానుమతి విష్ణు జల్ది నరసింహ కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు మాజీ అధ్యక్షురాలు మెరుగు శశికళ, కార్మిక సంఘం డైరెక్టర్లు గుండు రాజేశ్వరి గుర్రం హేమలత నాయకులు కూరపాటి బాబు, కూరపాటి వెంకటేష్,జోగు శ్రీనివాస్, పెండ్డం పాండు,గుండు నవీన్, రుద్ర చంద్రప్రకాష్, టి ఆర్ యువసేన అధ్యక్షుడు వలందాస్ ప్రవీణ్, భోగ నరసింహ మైల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ ఆరోగ్య సూత్రాలను పాటించాలి

**-ఏ.ఎన్.ఎం.లు మొగిలిచర్ల నాగమణి,మిడిసినమెట్ల నరసమ్మ**



**మునగాల ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి):-** ప్రపంచఆరోగ్య దినోత్సవం సందర్భంగా మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నందు ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని సోమవారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏఎన్ఎం మెడిసిన మెట్ల నరసమ్మ మాట్లాడుతూ,ప్రపంచఆరోగ్యసంస్థ 2025 సంవత్సరానికి తల్లి,బిడ్డలఆరోగ్యంపై తీసుకోవాల్సిన రక్షణచర్యల గురించిఈసంవత్సరంఅంతా ప్రచారకార్యక్రమాలు నిర్వహిస్తామని.తల్లులు,నవజాత శిశువుల ఆరోగ్యం వ్యక్తులకే కాక మొత్తం సమాజ శ్రేయస్సుకు ఆధారమని,ఆరోగ్యకరమైన తల్లి ఆరోగ్యకరమైన తరానికి జన్మనిస్తుందని అన్నారు.ప్రజలు తమజీవన శైలిలో ఆహారపు మార్పులను చేసుకో వడం ద్వారా మెరుగైన ఆరోగ్యాన్ని సంపాదించుకొని సంతోషంగా జీవించ వచ్చుఅన్నారు. వేసవికాలంలో ఎక్కువ వాటర్ తీసుకోవాలని ఎండలకు ఎక్కువ దూర ప్ర యాణాలుచేయకుండా తగుజాగ్రత్తలు పాటించాలని వారు సూచిం చారు,ఈకార్యక్రమంలో ప్రాథమికఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు వై శ్రీనివాసరావు,గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు, ఏఎన్ఎం (1) మొగిలిచర్ల నాగమణి, ఏఎన్ఎం(2) మెడసిన మెట్ల నర్సమ్మ,అంగన్వాడీ టీచర్ ముదిగొండ లలిత ,ఆశావర్కర్ మరియమ్మ,మధ్యాహ్నాభోజన నిర్వాహకురాలు కుంభజడ నాగమ్మ, స్వేరో మునగాల మండల అధ్యక్షులు గద్దల మోహన్ కుమార్, మునగలేటి మహేందర్, మునగలేటి విగ్నేష్, స్వీపర్ మైసమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం- ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

**-కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అంటేనే అభివృద్ధి...**





**నిడమానూరు ,ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అంటేనే అభివృద్ధి..నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. సోమవారం త్రిపురారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో మాటూరులో రూ. 20 లక్షల నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రం, అలాగే వలు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు వైద్య సేవలకు కార్పోరేట్ ఆస్పత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వ దాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని మద్దతు దర పొందాలన్నారు. ప్రతి సన్న రకం దాన్యానికి క్వింటాకి రూ.500 బోనస్ అందుతుందన్నారు. త్రిపురారం కంపాసాగర్ గ్రామ పరిధిలోని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలపై బీఆర్ఎస్ పార్టీ రాద్ధాంతం చేస్తుందని, వ్యవసాయ డిగ్రీ కళాశాల ఎక్కడికి తరలిపోదన్నారు. అభివృద్ధిపై తెలియని వారు మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఏద్దేవ చేశారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ వొ వుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్ ఓ కేస రవి, డాక్టర్ మాలోతు సంజయ్, గోపగాని మాదవి, ముడిమళ్ల బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి, దనావత్ భాస్కర్ నాయక్, అంకతి సత్యం, బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మర్ల చంద్రారెడ్డి, బిట్టు రవి కుమార్, దనావత్ దస్సింగ్ నాయక్,మహిళ అధ్యక్షురాలు పద్మ, దనావత్ వెంకట్రాం, పాండు నాయక్, సలికంటి బాలకృష్ణ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పలువురు అధికారులు పాల్గోన్నారు.


# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి**



**తిరుమలగిరి (సాగర్), ఏప్రిల్ 07, (ప్రజాజ్యోతి):** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నాగార్జున సాగర్ నియోజకవర్గం శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మార్కెట్ సబ్ యార్డులో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఐకేపీ కేంద్రాల్లో ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. కార్యక్రమంలో హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ చంద్రశేఖర్ యాదవ్, మాజీ ఎంపీపీ అంగోత్ భగవాన్ నాయక్, మార్కెట్ డైరెక్టర్ అంగోత్ పాండు నాయక్, మంగమ్మ, ఏపీఎం నరసింహ్మా, మండల గర్ధవర్ లక్ష్మీకాంత్, నాయకులు శాగం పెద్దిరెడ్డి, శ్రవణ్ కుమార్ రెడ్డి, లాలు నాయక్, వెంకన్న యాదవ్, అనుముల అంజి, అంగోత్ సర్దార్ నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ పట్టణంలో రుచి రెస్టారెంట్ ప్రారంభం



**కోదాడ టౌన్, ఏప్రిల్ 7 ( ప్రజా జ్యోతి):**కోదాడ పట్టణంలో హుజూర్నగర్ రోడ్డులో నూతనంగా ప్రారంభమైన రుచి రెస్టారెంట్ ను పట్టణ ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కోదాడ పట్టణం అన్ని వ్యాపార రంగాలలో రాణించడం అభినందనీయం అన్నారు. హైదరాబాదు నుండి విజయవాడకు జాతీయ రహదారి ఆనుకొని కోదాడ ప్రాంతం ఉండడంతో అనేకమంది వాహనదారులు పట్టణ ప్రజలు తరచూ హోటల్కు రెస్టారెంట్లకు వస్తుంటారని ఆక్రమంలోని రెస్టారెంట్లను సైతం నిర్వాహకులు ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులు ఓరుగంటి శ్రీను, బండారు సాంబశివరావును ప్రత్యేకంగా ఆయన అభినందించారు. ప్రజలకు నాణ్యత కలిగిన రుచికరమైన భోజనం అందించాలని కోరారు. వ్యాపారం దినదినా అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీనియర్ నాయకులు వెంపటి మధు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా ఉత్తమ సామజిక సేవ అవార్డు అందుకున్న అభినవ యూత్



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి)**ఫెడరల్ రీసెర్చ్ అండ్ రికగ్నైజేషన్ కౌన్సిల్ సంస్థ నిర్వహించిన గ్లోబల్ ఎక్సలెన్స్ అవార్డ్ -2025 లో భాగంగా భూదాన్ పోచంపల్లి పట్టణానికి చెందిన అభినవ యూత్ అసోసియేషన్ ఉత్తమ సామజిక సేవ అవార్డుకు ఎంపికైంది. ఈ అవార్డు హైదరాబాద్లో మాజీ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా అభినవ యూత్ అధ్యక్షులు జోగు రవీందర్ అవార్డుని అందుకున్నారు.ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు జోగు రవీందర్ మాట్లాడుతూ మా సామాజిక,సాంస్కృతిక సేవా కార్యక్రమాలని గుర్తించి మాకు ఈ అవార్డు అందించిన సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. పలువురు యూత్ ను అభినందించారు.

## ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేకం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి):**సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరంలో శ్రీసీతా రామ చంద్ర స్వామి వారి నవరాత్రి ఉత్సవములు పురస్కరించుకొని సోమవారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేక మహోత్సవాన్ని మందిర అర్చకులు ధరూరి సింగరాచార్యులు ధరూరీ రాఘవచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంపై సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవమూర్తులకు అభిషేకాలు నిర్వహించి,భక్తులు సమర్పించిన పట్టు వస్త్రములు అలంకరింపజేసి శాస్త్రోక్తంగా ఈ పట్టాభిషేక మహోత్సవాన్ని కన్నుల పండుగ గా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి,సురేఖ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు.పట్టాభిషేక మహోత్సవాన్ని భక్తులకు అర్చకులు వివరించారు.మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మ వార్కి వడిబియ్యం పోశారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, ప్రేమలత ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్,హైమావతి, కోశాధికారి సోమ అశోక్, శోభ దంపతులు, కమిటీ సభ్యులు కర్నాటి రవి, కుక్కుడపు శ్రీనివాసు,సోమ సుమన్,షీలా శంకర్ ,

## హత్యా రాజకీయాలు చేస్తే సహించేది లేదు.

:- ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి



**మునగాల ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి):-**మునగాల మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ముస్కుల సైదిరెడ్డి ని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి సోమవారం పరామర్శించారు. గుర్తుతెలియని దుండుగులు గత రెండురోజుల క్రితం హత్యాయత్నం చేసి విద్యుత్ వైరు తో హత్యగావించాలని వేసిన పథకంలో తృటిలో ప్రమాదం నుంచి స్వల్ప గాయాలతో సైదిరెడ్డి ప్రాణాల తో బయట పడ్డాడు. విషయం తెలుసుకున్న కోదాడ ఎమ్మెల్యే ముకుందాపురం సైదిరెడ్డి స్వగృహంలో కలిసి పరామర్శించి, దోషులను తక్షణమే పట్టుకోవాలని పోలీసు లను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హత్యారాజకీయాల ను ప్రోత్సం ించదని, దోషులు ఎంతటి వారైనా శిక్ష పడాలని, ప్రజా ప్రభుత్వంలో శాంతి భద్రతలకు ప్రముఖ్యతనిస్తమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, నల్లపాటి శ్రీనివాస్ , మాజీ ఎంపీటీసీ బొల్లా వెంకట రెడ్డి, పందిరి శ్రీనివాస్ రెడ్డి, పనస నాగేశ్వరరావు,అదాం, నర్రా శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## తాడువాయి లిఫ్ట్ ను పరిశీలించిన నీటిపారుదల శాఖ అధికారులు.



**మునగాల ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి):-**మునగాల మండలం తాడువాయి లిఫ్టు నీటిపారుదల శాఖ అధికారులు పరిశీలించారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువపై తాడ్వాయి లిఫ్ట్ కాలువ మోటార్లను మరమ్మత్తులు చేయించి అధిక మొత్తంలో నీటిని గ్రామానికి తరలించే విధంగా సమీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలిశెట్టి బుచ్చి పాపయ్య ,జిల్లా అధికార ప్రతినిధి మాతంగి బసవయ్య, వెంకట్రాంపురం గ్రామ శాఖ అధ్యక్షులు కీత రమేష్, గిరిజన శక్తి మునగాల మండల అధ్యక్షులు మహేష్ నాయక్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్సీ డ్రైవర్ మృతి



**నిడమానూరు,ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి)**ఃరోడ్డు ప్రమాదంలో ఉమ్మడి నల్లగొండ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన చిన్నకోటిరెడ్డి వాహన డ్రైవర్ ఉప్పులనర్సింహా (30) మృతి చెందాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం స్వగ్రామం ఎర్రబెల్లి నుంచి మిర్యాలగూడ కు ద్విచక్ర వాహనం పై వెళ్లుతుండగా మార్గమధ్యలో నిడమానూరు మండలం గుంటిపల్లి -అన్నారం స్టేజి సమీపంలో రహదారి పై గుంతలు ఉండడంతో ద్విచక్ర వాహనం అదుపు తప్పి పల్టీ కొట్టడంతో ఉప్పులనర్సింహా కు తీవ్ర గాయాలైయ్యాయి.రోడ్డు ప్రమాదంలో గాయపడిన నర్సింహను స్థానికులు గుర్తించి 108వాహనానికి సమాచారం అందించిన వెంటనే 108వాహనంలో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచాడు.నిడమనూరు ఎస్ఐ ఉప్పు సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు



# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది




**సూర్యాపేట టౌన్,ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి):**యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం యోగా గురువు చాడ పాపి రెడ్డి తెలిపారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వారు సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రంలో సాధకులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం అనే నినాదానికి కట్టుబడి పని చేయాలన్నారు.అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే కొంతవరకైనా ఒక గంట ప్రతిరోజు వ్యాయామం చేయాలన్నారు.లేనిచో ఉబకాయం,బద్ధకం,నీరసం,మధు మొహం,బిపి,క్యాన్సర్,కీళ్ల నొప్పులు మొదలగు వంటి రోగాలకు గురి కావలసి వస్తుందన్నారు.వాటికి దూరంగా ఉండాలంటే ప్రతిరోజు కనీసం ఒక గంట పాటు యోగా తో పాటు సరైన ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా జీవించగలుగుతాం అని తెలిపారు. మన ఆరోగ్యం మీద మనకు తప్పని సరి అవగాహన కలిగి ఉండాలన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం అన్న పాత సామెత నూటికి నూరు పాళ్ళు నిజం కావాలంటే యోగా చేయాలన్నారు.ప్రస్తుత పరిస్థితులలోఏ భయం లేకుండా ఏదైనా తినగలగడం దాన్ని జీర్ణించుకో గలగడం, హాయిగా నిద్రపోవడ మే మనిషి కి నిజమైన ఆస్తి అన్నారు. ఆరోగ్యాన్ని పరిరక్షించుకున్న వారే అదృష్టవంతులనీ,మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంకోసం యోగా నిత్య సాధన చేయండి ఆరోగ్యంగా ఉండండి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ పాదభాస్కర చారి వీ .లింగయ్య, వేల్పుల సుధాకర్ ,ఓ లింగయ్య ,బాణాల శ్రీనివాస్, మంజుల, పద్మ, గోరంట్ల శ్రీనివాస్, మొదలగు సాధకులు పాల్గొన్నారు.



# ప్రజావాణి కి 50 దరఖాస్తులు

**- ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి**

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్**



**సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి):**ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్లోని ప్రధాన సమావేశమందిం ంలో జిల్లా అదనపు కలెక్టర్ బి రాంబాబుతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.నేటి ప్రజావాణిలో మొత్తం 50 ఫిర్యాదులు సమర్పించారని,శాఖల వారిగా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్ర జావాణిలో ప్రజల నుండి వచ్చిన విన్నపాలను పరిష్కరించడంలో కొన్ని శాఖలు తగు చర్యలు తీసుకోవడం లేదని, మొత్తం జిల్లాలో ఇప్పటివరకు ప్రజావాణి ద్వారా 3462 దరఖాస్తులు రాగా వాటిలో 2780 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని 682 దరఖాస్తులు వివిధ కారణాల వల్ల పెండింగ్లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా డిపిఓ 89, ఎంప్లాయిమెంట్ అధికారి 22 డిటిడిఓ 13 దరఖాస్తులు పోలీసు శాఖ వారి 52 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రజావాణిలో ఆరు దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని అధికారుల ు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అధికారులు ప్రజల నుండి వచ్చిన విన్నపాలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ సతీష్ కుమార్, జెడ్పిసిఈఓ వివి అప్పారావు, సిపిఓ ఎల్ కిషన్, డిఎంహెచ్వో కోటాచలం, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, డిటిడిఓ శంకర్ ,డి సి ఓ పద్మ ,ఎస్సీ అభివృద్ధి అధికారి లత, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మైనార్టీ అభివృద్ధి అధికారి జగదీష్ రెడ్డి, ఈడీఎస్సీ కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్ ,ఇండస్ట్రియల్ అధికారి సీతారాం నాయక్ ,ఫిషరీస్ అధికారి నాగులు నాయక్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# మెరుగుమళ్ళ శంకరయ్య కు నివాళులర్పించిన సిఐటియు నాయకులు



**చిట్యాల ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి)** వెలిమినేడు గ్రామ పంచాయతీ వర్కర్ మెరుగుమళ్ళ శంకరయ్య (56)తమ విధులు నిర్వహిస్తూ సోమవారం నాడు గుండె పోటు తో మరణించటం పట్ల సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సోమవారం నాడు శంకరయ్య మృతదేహం పై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. రోజు మాదిరిగానే విధులు చేస్తున్న శంకరయ్య అకస్మాత్తుగా గుండె పోటు తో మరణించటం బాధాకరం అని, వారి కుటుంబానికి తగిన ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.శంకరయ్య కు బార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారని తెలిపారు.శంకరయ్య మృతి పట్ల తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో యం పి ఓ సత్యనారాయణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి తాటికొండ లింగస్వామి, గ్రామ పంచాయతీ కార్యదర్శిల సంఘం మండల నాయకులతో పాటు వర్కర్స్ యూనియన్ ( సిఐటీయు) నాయకులు మంకాల బాలమ్మ, లింగయ్య, యాదయ్య, గణేష్, మల్లమ్మ, సత్తెమ్మ, ప్రేమలత,వసంత, లలిత, శంకరయ్య, రేణుక, రాములు, జోగు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంపై అవగాహన పెంచడమే కాంగ్రెస్ లక్ష్యం

## - ఎమ్మెల్యే మందుల సామెల్

**తుంగతుర్తి ఏప్రిల్ 7(ప్రజా జ్యోతి):**రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మందుల సామెల్ తెలిపారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచ దేశాలకు దిక్సూచిగా నిలిచిన భారత రాజ్యాంగాన్ని కేంద్రంలోని బీజేపీ విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నుతోందని, రాజ్యాంగం ద్వార సంక్రమించిన ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు దొంగరీ గోవర్ధన్, జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ యాత్ర మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్ క్యాస్ట్రో, కాంగ్రెస్ నాయకులు పెద్దబోయిన అజయ్, ఉప్పుల రాంబాబు, కొండ రాజు,




వీరబోయిన గంగరాజు, అక్కనపల్లి నరేష్, కలకోట్ల మల్లేష్, బొంకూరి రమేష్, అక్కినపల్లి రాములు, నారాయణదాసు వెంకన్న, వీరబోయిన రాములు, కటకం సూరయ్య, లింగమల్లు, ఆకారపు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వెలిమినేడు పాఠశాలలో ఏక్తా భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం




**చిట్యాల ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి)** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో పీఎంశ్రీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ఏక్తాభారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశంలోని వివిధ రాష్ట్రాల సంస్కృతి సంప్రదాయాలను ప్రజల మధ్య పరస్పర అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు విద్యార్థులు వివిధ రాష్ట్రాల ప్రజల సంస్కృతి వేషధారణములు ఆ రాష్ట్రాలకు సంబంధించిన సాంప్రదాయాలను చాలా చక్కగా ప్రదర్శించారు అనంతరము ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి వనజ చంద్రకళ వాలంటరీలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**రామన్నపేట ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి** భారతీయ జనతా పార్టీ రామన్నపేట మండల పార్టీ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను స్థానిక సుభాష్ విగ్రహం దగ్గర ఘనంగా నిర్వహి ంచారు. ఎస్సి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య మాట్లాడుతూ 45 సంవత్సరాల లో పార్టీ రెండు స్థానాలతో తన ప్రస్తానాన్ని మొదలుపెట్టి ఈరోజు కేంద్రంలో మూడు పర్యాయాలు వరుసగా విజయం సాధిస్తూ ఎన్నో విజయాలు సాధించుకుంటూ భారతదేశాన్ని అత్యున్నత స్థానాలకు చేరుస్తూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచ నలుమూలల దశ దిశల వ్యాప్తి చేస్తూ పాలన కొనసాగిస్తుందని కొనియాడారు. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఎన్నో సంచలన విజయాలను అందుకుంటూ పలు రాష్ట్రాలలో విజయం సాధిస్తూ దేశ అభివృద్ధిలో భారతీయ జనతా పార్టీ ప్రధాన భూమిక పోషించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ గౌడ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, మాజీ సర్పంచ్ కట్ట యాదయ్య, బిజెపి సీనియర్ నాయకులు



మామిడి పద్మా రెడ్డి, దంతూరి సత్తయ్య,గోపగోని ధర్మరాజు, నరేందర్ రెడ్డి, ఐలయ్య,రమేష్, మల్లికార్జున చారి, శివ, ాదగిరి,వెంకట్,నరేష్,వెంకటేష్,శ్రీను,మధు, రమేష్,లింగస్వామి, శంకర్ రెడ్డి,ప్రవీణ్,సురేష్,రమేష్,స్వామి,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# యువకులకు ఆత్మస్థైర్యం పెంచేది క్రీడలు గంగుల రాజిరెడ్డి

- మొదటి బహుమతి గంగుల రాజిరెడ్డి
- రెండవ బహుమతి క్రీడా సామాగ్రి షీల్డ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్ ఏర్పాటు చేశారు



**రామన్నపేట ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి**రామన్నపేట మండల కేంద్రంలోఆదివారం రామన్నపేట క్రికెట్ గ్రౌండ్లో పట్టణ యువకులు ఏర్పాటుచేసిన ఆర్ పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన గంగుల రాజిరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. యువకులు సెల్ఫోన్ గేమ్స్ లో పడి అనేక సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు నిద్ర లేక ఒంటరితనం అనేక రుగ్మతలకు బానిసై వారి ఆలోచన విధానాలు మారి మానిసిక సమస్యలు తెచ్చుకుంటున్నారు బెట్టింగ్ యాప్స్ తోని కూడా ఎన్నో రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రతి ఒక్కరు డ్రగ్స్ కు దూరం ఉండాలని కోరారు యువకులు అధిక సంఖ్యలో క్రీడల్లో పాల్గొని ఆత్మవిశ్వాసం పెంచుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జింకల ప్రభాకర్ ,గోదాసు పృథ్వీరాజ్, గుత్త నర్సిరెడ్డి, మొహమ్మద్ రెహాన్, జేలా వెంకటేష్, రామిని రమేష్ ,ఎండి అక్రమ్ ,మొహమ్మద్ జమీర్ ,గరిక సత్యనారాయణ, కోట సుధాకర్, కొమ్ము శేఖర్, మోట రమేష్ ,శ్రీకాంత్ ,ఇనాయత్ బేగ్ , శంకర్, సాయి, కృష్ణ, మజీద్ బేగ్ ,వెంకటేష్, నార్సి ముజాహిద్ , క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండి ఆసియాకు సైకిల్ అందజేత



**చిట్యాల ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి)!** చిట్యాల మండలము ఏపూర్ గ్రామం ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర సమరయోధురాలు గుమ్మి జంగమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారులు నర్సిరెడ్డి,రంగారెడ్డి ఇక పాఠశాలలో 2023-24 సం గాను ఐదవ తరగతిలో మొదటి ర్యాంక్ సాధించిన ఎండి ఆసియా కు సైకిల్ను బహుమతిగా అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గరిసె అంజయ్య, ఉపాధ్యాయులు వీ కృష్ణ,బి నమశ్శివాయ,సరిత, అనసూయ,గ్రామ సెక్రెటరీ మల్లేశం మాజీ ఉపసర్పంచ్ సురిగి లింగస్వామి ,ఎర్రసాని పద్మ లింగస్వామి,బి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాముల స్వామీ రథోత్సవం



**వలిగొండ ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి న్యూస్):**వలిగొండ మండలంలోని వర్కట్ పల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా సోమవారం స్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం ఉదయం 6 గంటలకు ప్రారంభమైన రథోత్సవం మధ్యాహ్నం 2గంటలకు ముగిసింది. అంతకుముందు పూలతో అలంకరించిన రథానికి అర్చకులు విశేష పూజలు జరిపారు.సీతారాములవారిని ప్రత్యేక హారతులు ఇచ్చి రథాన్ని భక్తి భావంతో రామ నామస్మరణం చేస్తూ ఉత్సాహంగా రథాన్ని లాగారు. అనంతరం గ్రామంలోని పురవీధుల గుండా డప్పు చప్పుళ్ళు, సన్నాయి వాయిద్యాలు, కోలాట బృందాలతో స్వామివారిని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంధమల్ల ముత్యాలు, మాజీ సర్పంచ్ మీసాల శేఖర్, గౌరవ అధ్యక్షులు నాగేల్లి బాలరాజు, ఆలయ కమిటీ సభ్యులు కమిటీ మీసాల యాదయ్య, అనంత చారి, మాజీ సర్పంచ్ నాగేలి స్వామి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లోడే వెంకటేష్, గూడూరు రాంరెడ్డి, మీసాల రాజు, మీసాల నరేష్, గంధమల్ల సుధీర్, గుండు స్వామి, అవిశెట్టి లింగస్వామి, గంధమల్ల దానయ్య, కళ్లెం బుచ్చిరెడ్డి, గూడూరు బుచ్చిరెడ్డి, గంధమల్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశం




**కోదాడ టౌన్, ఏప్రిల్ 7 ( ప్రజా జ్యోతి):** ఏప్రిల్ 27న వరంగల్ లో నిర్వహించనున్న బీఆర్ఎస్ ఆవిర్భావం, రజతోత్సవ సభ విషయమై సోమవారం కోదాడలో ఆ పార్టీ నాయకులు సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ యువత, విద్యార్థులు వెయ్యి మందితో ర్యాలీలో పాల్గొనాలన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు సమస్యలతో సతమతమవుతుంటే మంత్రులు గాలిమోటార్లలో చక్కర్లు కొడుతున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా పార్టీ రజతోత్సవ మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు. సమావేశంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ లను కలిసిన ఎంపీపీ భగవాన్ నాయక్





**తిరుమలగిరి (సాగర్), ఏప్రిల్ 07, (ప్రజాజ్యోతి):** ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ గా ఏకగ్రీవంగా ఎన్నికై సోమవారం హైదరాబాద్ శాసన మండలి కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసిన కేతావత్ శంకర్ నాయక్, అద్దంకి దయాకర్ గార్లకు మర్యాద పూర్వంగా కలిసి పుష్పగుచం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్సీ నీ కలిసిన వారిలో రాములు నాయక్, శంకర్ నాయక్, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం పంపిణీ ఓ విప్లవాత్మక మార్పు

### కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

### లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే



**కోదాడటోన్ ,ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి):** సన్న బియ్యం పంపిణీ విప్లవాత్మకమైన మార్పు అని, మన రాష్ట్రం మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అనేక కష్టానష్టాలను ఎదుర్కొని లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. పేదవాళ్లకు మూడు పూటలా అన్నం పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. పట్టణంలోని 30 వ వార్డులో షేక్ యాకుబ్ అలీ జహీరాబాద్ దంపతులు ఇంట్లో ఆమె సహపంక్తి భోజనం చేశారు. సన్న బియ్యం ఎలా ఉందని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. బియ్యం చాలా బాగున్నాయని ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ నిర్ణయం పేదలకు ఉపయోగపడుతుందని లబ్ధిదారులు ఎమ్మెల్యేకు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం నిర్విఘ్నంగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, టీపీసీసి డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ పార సీతయ్య, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, పాలూరి సత్యనారాయణ, ఎడవల్లి బాల్రెడ్డి, డేగ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత నియమాలపై రూరల్ పోలీసుల అవగాహన సదస్సు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 07,( ప్రజాజ్యోతి ):** పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణ కోసం డ్రైవర్లకు అవగాహన కల్పించేందుకు రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని వెంకటాద్రిపాలెం కె ఎస్ ఏ ఫంక్షన్ హాల్లో సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై జి.లక్ష్మయ్య మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలపై డ్రైవర్లకు అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు సిఐ పి. నాగ దుర్గాప్రసాద్ ల ఆధ్వర్యంలో నల్లగొండ నుండి ప్రత్యేకంగా వచ్చిన 'రోడ్ సేఫ్టీ' సిబ్బందితో ట్రాక్టర్, ఆటో డ్రైవర్ల కు డ్రైవింగ్ లో చేపట్టాల్సిన నిబంధనలు సూచనలను వివరిస్తూ అవగాహన కల్పించారు. తుంగపాడు నుండి మిర్యాలగూడ వరకు ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి నేషనల్ హైవే ఇంజనీరింగ్ విభాగం వారి సహాయంతో నివారణ చర్యలు చేపట్టటం జరుగుతుందన్నారు. వీటితోపాటు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి , రోడ్డు ప్రమాదాల నివారణకు వారి సలహాలు సూచనలు స్వీకరించడం జరుగుతుందన్నారు. వేగం కంటే భద్రత ముఖ్యమని ప్రతి ఒక్క వాహన చోదకుడు గమనించాలని, రోడ్డు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఒకరికి ప్రమాదం జరిగితే, ఆ ప్రభావం ఆ కుటుంబం మొత్తం మీద పడుతుందని అనేక ఇబ్బందికర పరిస్థితులు తలెత్తు తాయని, ప్రతి ఒక్కరూగుర్తుంచుకోవాలన్నారు. ప్రమాద రహిత ప్రయాణం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు ప్రభాకర్ రెడ్డి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ ఆలయ స్లాబ్ పనులు ప్రారంభం

### - 50 లక్షల వ్యాయంతో నిర్మించనున్న దేవాలయం



**మిర్యాలగూడ,ఏప్రిల్ 07,( ప్రజాజ్యోతి ):** వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా సోమవారం గ్రామ పురోహితుడుసూర్యానారాయణ శర్మచే పూజా కా2ర్యక్రమాలు నిర్వహించి, స్లాబ్ నిర్మాణ పనులు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ మాజీ చైర్మన్ ఎల్లపల్లి వెంకటేష్-లక్ష్మి దంపతులుప్రారంభించారుఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ మండల యూత్ అధ్యక్షులు పెరుమాళ్ళ నగేష్ మాట్లాడుతూ ఎల్లపల్లి వెంకటేష్-లక్ష్మి దంపతులు చైర్మన్ సొంత ఖర్చులతో శంకుస్థాపన నుండి నేటి వరకు సుమారు 13 లక్షలు రూపాయలతో స్లాబ్ వరకు శరవేగంగా గుడి నిర్మాణ పనులు గ్రామ పెద్దల సమక్షంలో సాగుతున్నాయి.సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో దేవాలయాన్ని నిర్మించబోతున్న వెంకటేష్- లక్ష్మి దంపతులకు శ్రీ తిరుపతమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండి ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేసే విధంగా దీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పిల్లల సందీప్ నాయుడు, మాజీ ఎంపీటీసీ మేక లలిత, మాజీ దేవాలయ చైర్మన్ బచ్చు వెంకన్న, పత్తిపాటి వినయ్, వల్లంపట్ల పోషయ్య,బిక్షం, పిట్టల సైదులు, వీరస్వామి,రామకోటి, బంటు ఎల్లయ్య, నరేష్,పేర్ల శంకర్, గ్రామ ప్రజలు పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే

**గుండాల, ఏప్రిల్ 7(ప్రజా జ్యోతి)** గుండాల మండలం తుర్కల శాపురం గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య బాపూజీ డాక్టర్ అంబేద్కర్, భారత రాజ్యాంగం, చిత్రపటాలను చేతిలో పట్టుకొని ర్యాలీ నిర్వహించారు.గ్రామ ప్రజలకు మహనీయుల గురించి, రాజ్యాంగం గురించి,వివరించి వాటి విలువలను తెలియజేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ.భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడంమే లక్ష్యం గా ఈ కార్యక్రమంనిర్వహిస్తున్నామన్నారు.తుర్కల శాపురంలో గ్రామన్ని దత్తాత తీసుకొని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామన్నారు. తదనంతరం సి సి రోడ్ల ను ప్రారంభించారు. మండలంలోని గ్రామాల అభివృద్ధిపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అధికారుల ఆరసత్వంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావద్దని ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని



తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అండం సంజీవరెడ్డి ద్వాప కృష్ణారెడ్డి ఏలూరు రామ్ రెడ్డి వివిధ గ్రామాలకు గ్రామ శాఖ అధ్యక్షులు, కొర్న నరేష్ ఇమ్మడిదశరథగుప్త, పొన్నగాని నారాయణ, ప్రకాష్ , గొట్టే పరమేష్, బెజిగం బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత్ రియల్ స్టేట్ అధినేత మాజీద్ బాబా జన్మదిన వేడుకలు

**భువనగిరి,ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి)** భారత్ రియల్ స్టేట్ అధినేత ఎం,ఏ మజీద్ బాబా జన్మదినం సందర్బంగా శాలువాతో సత్కరించి స్వీట్ తినిపించి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ ఉపాధ్యక్షులు ఇస్తియాక్ ఈ సందర్బంగా వారు మాట్లా డుతూ అన్న అంటే నేను న్నానని ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడునిత్యం,పేద ప్రజలకు సహాయపడే,మంచి గుణమున్న మహారాజు మాజీద్,బాబా ఆయురా రోగ్యాలతో సుఖ సంతోషాలతో సదా వర్ధిల్లాలని,ఇటువంటి పుట్టినరోజు,వేడుకలు మరెన్నో జరుపుకోవాలని పేద ప్రజలకు ఎప్పుడు తన వంతు సహకా రాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ సలావుద్దీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి అతహర్ తదితరులు పాల్గొన్నారు.

